## సాధారణ సూచనలు

1. ప్రతి ఉపాధ్యాయుడ ప్రశ్నా పత్రమును క్షుణ్ణంగా చదవాలి.
2. ప్రతి ప్రశ్నకు సమాధానం తెలిసి ఉండాలి.
3. పఠనైపుణ్యాలలో పఠాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి ఉండాలి.
4. ప్రతి ప్రశ్నకు మొదట సూచకలను అవగాహప చేసుకొని మూల్లాంకనం చేయాలి.
5. బహుళ సమాధానాలు వచ్చే ప్రశ్నలకు భిన్న కోణాలలో ఆలోచించి మూల్యాంకనము చేయాలి.
6. విద్యార్థులు రాసిన సమాధానం ఇవ్వబడిన సూచికలకు అనుగుణంగా ఉండి ఇచ్చిన కీలక పదాలు లేకపోయినా పరిగణలోనికి తీసుకొని మూల్యాంకనము చేయాలి.
7. వ్యాసరూప సమాధాన ప్రశ్నలకు 8 నుండి 10 వ్యాక్యాలలో సమాధానం ఉండాలి.
8. లఘు సమాధాన ప్రశ్నలకు 4 నుండి 5 వాక్యాలలో సమాధానం ఉండాలి.
9. అతి లఘు సమాధాన ప్రశ్నలకు 1 నుండి 2 వాక్యాలలో సమాధానం ఉండాలి.
10. పిల్లలు రాసిన సమాధానాలలో పిల్లల ధృక్పథం, అవగాహనను పరిశీలించి మూల్యాంకనం చేయాలి.

## SOCIAL STUDIES
## INDICATORS FOR SSC PUBLIC EXAMINATIONS, 2015

1. CONCEPTUAL UNDERSTANDING
   - Key words
   - Technical terms

   Order of points (chronology if necessary)

2. READING THE TEXT UNDERSTANDING AND INTERPRETATION (OPEN ENDED QUESTION, MULTI DIAGONAL THINKING)
   - Understanding of the content — 1 mark
   - Interpretation with examples — 2 marks
   - Conclusion (based on content) — 1 mark

- INFORMATION SKILLS

  What is the table or graph about, Data analysis, Findings, Opinion/Expression?
  - Conclusion / suggestions — 3 marks

  1 mark

3. REFLECTIONS ON CONTEMPORARY ISSUES AND QUSTIONING
   - Explaining the issue, Analysis (reasons, advantages and disadvantages), Examples

     3 marks
   - Conclusion/Suggestions — 1 mark

4. MAPPING SKILLS g As per key

5. APPRECIATION AND SENSITIVITY

- Slogans (two parts, meaningful, related to question): each slogan 1 mark
- Pamphlet (title/Introduction 1 mark, Explanation – causes and problem 2 marks. Conclusion 1 marks).
- Characteristics (related 1 mark, feelings, expression and attitude 3 marks
- Letter (body of the letter 3 marks, remaining part 1 mark)
- Environmental Aspects: Relation between man and nature, Its Impact : each I mark
- Posters: based on Understanding and Reflection.

## సంగ్రహణాత్మక మూల్యాంకనము -2

## సాంఘిక శాస్త్రం - పేపర్ - 2

## విభాగము -1

1. (ఎ) 1967 తర్వాత భారత రాజకీయ వ్యవస్థలో వచ్చిన ప్రధాన మార్పులు వివరించండి?

జ)

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| కీలక పదాలు | 1. బహుళ పార్టీ వ్యవస్థ ఏర్పాటు. |
| సాంకేతిక పదజాలం | 2. ప్రాంతీయ ఉద్యమాలు. |
| క్రమము | 3. సంయుక్త విధాయకదళ్ ప్రభుత్వాల ఏర్పాటు. |
| అచ్చు తప్పులు | 4. భూసంస్కరణలు |
| | 5. కులాల ఆధిపత్యం |
| | 6. పార్టీ ఫిరాయింపులు |
| | 7. ప్రాంతీయ భావాలు |
| | 8. మత ఉద్రేకాలు |
| | 9. వామ పక్ష పంథా |
| | 10. అత్యవసర పరిస్థితి |

నోట్ : వీటితో పాటుగా ప్రశ్నకు అనుగుణంగా విద్యార్థి రాసే ఇతర అంశాలను పరిగణనలోనికి తీసుకోవాలి.

ఏదైనా 8 పాయింట్లుతో కూడిన వివరణ ఇస్తే 4 మార్కులు.

1బి) భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల గురించి రాయండి.

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| కీలక పదాలు | 1. పార్లమెంటరీ వ్యవస్థ |
| సాంకేతిక పదజాలం | 2. సమాఖ్య వ్యవస్థ |

| | |
|---|---|
| క్రమము | 3. ప్రాథమిక హక్కులు – బాధ్యతలు |
| అచ్చు తప్పులు | 4. ఆదేశ సూత్రాలు |
| | 5. లౌకిక వాదం |
| | 6. సామ్యవాదం |
| | 7. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం |
| | 8. రాజ్యాంగ సవరణలు |
| | 9. సామాజిక నిర్మాణానికి దోహదపడే అంశాలు |

ఏదైనా 8 పాయింట్లతో కూడిన వివరణ ఇస్తే 4 మార్కులు.

2ఎ) ఈ క్రింది పేరాను చదవండి. మీ అభిప్రాయాన్ని రాయండి.

సూచికలు

1. విషయం అర్థము చేసుకొనుట
2. సొంతవివరణ (ఉదాహరణలు)
3. ముగింపు

బి) సూచికలు

1. విషయం అర్థం చేసుకొనుట
2. సొంత వివరణ (ఉదాహరణలు)
3. ముగింపు

పై వాటితో పాటు

3ఎ) చమురు వెలికి తీయటం యధేచ్ఛగా జరగడం వలన భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తుతాయి?

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| సమస్య వివరణ | 1. జీవావరణ వ్యవస్థ ప్రభావితం. |
| విశ్లేషణ | 2. మడ అడవులు అంతరించిపోవడం |
| సమస్యలు | 3. భూగర్భజలాల కాలుష్యం |
| ముగింపు | 4. సముద్ర జలాలపై చమురు తేట |
| | 5. త్రాగు నీరు కలుషితం |
| | 6. వాయు కాలుష్యం |
| | 7. చమురు నిల్వలు తగ్గిపోవడం |
| | 8. ఆరోగ్య సమస్యలు |
| | 9. వాతావరణంపై ప్రభావం (గగగగగగగగ) |
| | 10 పై సమస్యల కారణంగా యధేచ్ఛగా చమురు వెలికితీత తగ్గించాలి. |

బి) ఇటీవలి కాలంలో ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించడానికి గల కారణాలను అంచనావేయండి?

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|

| | |
|---|---|
| సమస్యలు | 1. కేంద్రంలోని కాంగ్రెస్ నాయకత్వం పాత్ర |
| కారణాలు | 2. తరచుగా ప్రాంతీయ నాయకత్వాన్ని మార్చడం |
| విశ్లేషణ | 3. ప్రాంతాల స్వయం ప్రతిపత్తి |
| ఉదాహరణలు | 4. ప్రాంతీయ ప్రజల ఆకాంక్షలు |
| ముగింపు | 5. ప్రజల అసంతృప్తి |
| | 6. అసమ తౌల్యాభివృద్ధి |
| | 7. భాషా ప్రాధాన్యత |
| | 8. వలసలు |

వీటితోపాటు విద్యార్థి రాసిన ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.

4) ప్రపంచ పటంలో గుర్తించమనిన ప్రదేశాలను/దేశాలను సరిగా గుర్తించినచో ప్రతి వానికి ఒక మార్కు.

## విభాగము-2

5. జర్మనీ ఆర్థిక వ్యవస్థపై 'తీవ్ర ఆర్థిక మాంద్యం' ఎలాంటి ప్రభావాన్ని చూపింది?

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| కీలక పదాలు | 1. పారిశ్రామిక ఉత్పత్తి తగ్గుదల |
| సాంకేతిక పదజాలం | 2. నిరుద్యోగ సమస్య |
| క్రమము | 3. ద్రవ్యోల్బణం |
| అచ్చుతప్పులు | 4. నిరాశ, నిస్పృహ |
| | 5. ఆర్థిక సంక్షభం |
| | 6. పొదుపు తగ్గిపోవడం |

ఏవైనా 4 పాయింట్లు వివరణ ఇస్తే 2 మార్కులు.

6. భారతదేశ విభజనకు దారితీసిన ఏవైనా రెండు కారణాలు రాయండి?

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| కీలక పదాలు | 1. ముస్లింలీగు |
| సాంకేతిక పదజాలం | 2. విభజించు - పాలించు విధానం |
| క్రమము | 3. మౌంట్ బాటన్ ప్రణాళిక |
| అచ్చుతప్పులు | 4. మత ఘర్షణలు |
| | 5. రాజకీయ ప్రయోజనాలు |

ఏవైనా 4 పాయింట్లు వివరణ ఇస్తే 2 మార్కులు.

7. ప్రపంచశాంతికి సంబంధించి రెండు నినాదాలు తయారు చేయండి?

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| 1. రెండుభాగాలు ఉండాలి | 1. యుద్ధం వద్దు - శాంతి ముద్దు. |
| 2. అర్థవంతంగా ఉండాలి. | 2. అర్వీస్త్రాలు వద్దు - అన్న, వస్త్రాలు కావాలి |
| | 3. ప్రపంచ వాంతి - వర్థిల్లాలి. |

4. ఆయుధం అనర్థానికి హేతువు.

ఏవైనా రెండు రాస్తే, ఒక్కొక్క దానికి ఒక మార్కు.

8. బార్‌గ్రాఫ్‌ను పరిశీలించి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయుము.

ఎ) 1971–80, 1981–90 ప్రతి సరైన సమాధానానకి ఒక మార్కు .

బి) మొత్తం 95 సవరణలు ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు.

9. సర్ధార్ వల్లభాయ్ పటేల్‌లోని నీకు వచ్చిన గుణాలు ఏవి? ఎందుకు?

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| గుణాలు | 1. దేశభక్తి కలవాడు |
| వివరణ | 2. ధైర్యవంతుడు |
| | 3. సంస్థానాల విలీనకర్త. |
| | 4. బాద్యత గల వ్యక్తి |
| | 5. త్యాగశీలి. |

ఏవైనా రెండు రాస్తే, ఒక్కొక్క దానికి ఒక్కొక్క మార్కు.

10. చైనాలో చేపట్టిన భూసంస్కరణల గూర్చి వ్రాయండి?

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| కీలక పదాలు | 1. భూస్వాముల భూమి ప్రభుత్వ స్వాదీనం |
| సాంకేతిక పదజాలం | 2. రైతాంగ సంఘాల ఏర్పాటు. |
| క్రమము | 3. గ్రామీణ ప్రజలకు భూపంపకం. |
| అచ్చుతప్పులు | 4. ప్రాంత స్థాయి భూసంస్కరణల సంఘం ఏర్పాటు. |

ఏవైనా నాలుగు పాయింట్లు రాస్తే 2 మార్కులు.

విభాగం–3

11. భారత రాజ్యాంగ ఉమ్మడి జాబితాలోని అంశాలను తెలుపుము.

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| కీలక పదాలు | 1. పౌర విచారణ స్మృతి |
| | 2. శిక్షా స్మృతి |
| | 3. ఆస్థిబదిత చట్టం |
| | 4. వివాహం, విడారేలే, వారసత్వం సంబంధ చట్టాలు. |

ఏవైనా రెండు అంశాలకు ఒక మార్కు.

బార్‌గ్రాఫ్ పరిశీలించి 12 నుండి 15 వరకు గల ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

12. దేశాల మధ్యగల ఆయుధపోటి తెలియజేస్తుంది.

13. 495 మిలియన్ పౌండ్లు

14. 200% పెరిగింది.

15. ఈ దేశాలు ఆయుధపోటిపై ఖర్చులను ఎందుకు పెంచాయి?

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| కీలక పదాలు | 1. ఆత్మరక్షణ |
| | 2. అభద్రతాభావం / అపనమ్మకం |

సూచికలు –10వ తరగతి – సాంఘికశాస్త్రం

సంగ్రహణాత్మక మూల్యాంకనం – II, పేపర్ – I

Q.1 - ఎ)

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| కీలక పదాలు | ♦ ఆహార దాన్యాల కొలత |
| సాంకేతికపదాలు | ♦ మౌళిక సౌకర్యాల కొరత |
| క్రమము | ♦ పేదరికం పెరగడం |
| అచ్చుతప్పులు | ♦ నిరుద్యోగం పెరగడం |
| (వ్రాత దోషాలు) | ♦ శాంతి భద్రతల సమస్య |
| | ♦ వనరుల కొరత |
| | ♦ ఆర్థిక భారం |
| | ♦ మురికి వాడల పెరుగుదల |
| | ♦ పర్యావరణ కాలుష్యం |
| | ♦ సాగుభూమి తగ్గుదల |
| | ♦ అడవుల విస్తీర్ణం తగ్గుదల |
| | ♦ పోషకాహార లోపం |
| | ♦ నిరక్షరాస్యత పెరుగుదల |

బి) అక్షాంశం లేదా భూమిధ్యరేఖ నుంచి దూరం

- ♦ ఉత్తర భారతదేశం – సమశీతోష్ణమండలం
- ♦ దక్షిణ భారతదేశం – ఉష్ణమండలం

భూమికి నీటికి గల సంబంధం

- ♦ తీరప్రాంత శీతోష్ణస్థితి
- ♦ ఖండాంతర్గత శీతోష్ణస్థితి

భౌగోళిక స్వరూపం

- ♦ ఎత్తు – పర్వతాలు – ఉష్ణోగ్రత

వాతావరణంలోని ఉపరితల గాలి ప్రసరణ

- ♦ ఉపరితల వాయు ప్రవాహాలు (జెట్‌స్ట్రీమ్స్)
- ♦ వ్యాపారపవనాలు (ట్రేడ్ విండ్స్)

Q.2 - ఎ)

సూచికలు

♦ ఇచ్చిన అంశాన్ని అర్థం చేసుకోవడం

♦ సొంత అభిప్రాయం / వ్యాఖ్యానం (ఉదాహరణలతో)

♦ ఇచ్చిన అంశాన్ని యదా విదంగా వ్రాయరాదు. ♦ ముగింపు

బి)

Q.3 - (ఎ & బి)

సూచికలు

♦ సరియైన సమాధానం

♦ సమాధానం ప్రశ్న స్వభావానికి అనుగుణంగా ఉండాలి.

Q.4 - (ఎ & బి)

సూచికలు

---- కు సరియైన సమాధానం

---- కు సమాధానం ప్రశ్నకు అనుగుణంగా ఉండాలి.

Q.5

♦ ఒడిస్సా మహానది – కావేరిడెల్టా

♦ తూర్పుతీరమైదానంలోని నదులు

♦ తూర్పుతీర మైదానం స్థానిక పేర్లు

♦ సరస్సులు

Q.6

♦ పర్యావరణ కాలుష్యం

♦ నేల కోత

♦ వర్షాలు పడక పోవడం

♦ భూగోళం వేడెక్కడం

Q.7

♦ తక్కువ సంపాదన

♦ ఉద్యోగ భద్రత లేక పోవడం

♦ తక్కువ వేతనం

♦ అధిక పనిగంటలు

Q.8

♦ గృహవసతి

♦ త్రాగునీరు

♦ మురికి వాడలు

♦ వాయు కాలుష్యం

♦ ఆరోగ్య సమస్యలు

♦ ప్లాస్టిక్ వినియోగం

Q.9

♦ నూతన ఉద్యోగాల నైపుణ్యాల కల్పన

♦ వివక్షత తగ్గడం

♦ మౌళిక సదుపాయాల కొరత

♦ రోజు కూలీలుగా జీవనం

♦ ఉద్యోగ భద్రత లేకపోవడం.

Q.10

ఎ) సరైన సమాధానం వ్రాయడం

బి)♦ పారిశ్రామిక, సేవల రంగాలలో ఉపాది అవకాశాల విస్తరణ

♦ గ్రామాల నుండి పట్టణాలకు వసల వెళ్లడం

♦ వ్యవసాయం లాభిసాటిగా లేకపోవడం.

Q.11

7 సం॥లు పైబడి, ఏ భాషలోనైనా అర్థవంతంగా చదవడం, వ్రాయడం.

Q.12

♦ భారతదేశం నుండి అభివృద్ధి చెందిన దేశాలకు వలస.

♦ భారదేశం నుండి పశ్చిమాసియాకు వలస.

Q.13

♦ గొట్టపు బావుల త్రవ్వకంపై నియంత్రణ.

♦ భూగర్భ జలాల హెతుబద్ధ వినియోగం.

Q.14

♦ అమ్మాయి చదువు – అవనికి వెలుగు

♦ అమ్మాయిని చదివించు – అభివృద్ధిని సాదించు.

Q.15

కోటికి మించి జనాభా.

Q.16

తమిళనాడు

Q.17

తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, కర్నాటక.

Q.18 - BC

| | |
|---|---|
| 19 –C | 20 - C |
| 21 - D | 22 - C |
| 23 - B | 24 - D |
| 25 - C | 26 - D |
| 27 - A | |

SA - II - సాంఘిక శాస్త్రం

పేపర్ I - కీ (జవాబు పత్రం)

ప్ర. 1ఎ) జనాభా పెరుగుదల వలస ఏర్పడే సమస్యలు:

ఆహార కొరత, పోషకాహారలోపం ఏర్పడుతుంది.

నిరుద్యోగం పెరుగుతుంది.
సాగుభూమి తగ్గిపోతుంది.
పేదరికం పెరుగుతుంది.
పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది.
శాంతి భద్రతల సమస్య ఏర్పడుతుంది.
మౌలిక వసతుల కొరత ఏర్పడుతుంది.
ప్రజలందరికి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ప్రభుత్వాలకు ఆర్థిక భారం కలుగుతుంది.
మురికి వాడలు పెరుగుతాయి.
భవిష్యత్ తరాలకు వనరుల కొరత ఏర్పడుతుంది.
అడవుల నిర్మూలన జరుగుతుంది.
నిరక్షరాస్యత పెరిగే అవకాశం ఉంటుంది.
సూచన : పై సమస్యలతో పాటు వాటికి అనుబంధ సమస్యలను రాసినప్పటికీ మార్కులు కేటాయించవలెను.
(లేదా)
ప్ర1 బి) భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలు :
జ: భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలు 4
అవి : 1. అక్షాంశము
2. భూమికి, నీటికి గల సంబంధం (సముద్ర ప్రభావం).
3. భౌగోళిక స్వరూపం
4. వాతావరణంలో ఉపరితల గాలి ప్రసరణ

1. అక్షాంశము

భారతదేశం మధ్య గుండా కర్కటరేఖ పోవడం వలన కర్కటరేఖకు దక్షిణంగా ఉన్న ద్వీపకల్ప పీఠభూమి భూమధ్యరేఖకు దగ్గరగా ఉండడం వలన ఉష్ణ మండల శీతోష్ణస్థితిని, కర్కటరేఖకు ఉత్తరంగా ఉన్న ఉత్తర భారతదేశం సమశీతోష్ణ మండల శీతోష్ణస్థితిని కలిగి ఉంది.

2. భూమికి, నీటికి గల సంబంధం (సముద్ర ప్రభావం)

దక్షిణ భారతదేశానికి మూడు వైపుల సముద్రం ఉండడం వలన పగలు, రాత్రుల ఉష్ణోగ్రతలలో, అదేవిధంగా వేసవి, శీతాకాలాల ఉష్ణోగ్రతలలో తేడా ఎక్కువగా ఉండదు. ఉత్తర భారతదేశంలో తేడా ఎక్కువగా ఉంటుంది.

3. భౌగోళజక స్వరూపం

ఎతైన ప్రాంతాలు చల్లగా ఉంటాయి. మన దేశ్యానికి ఉత్తరంగా ఉన్న హిమాలయ పర్వతాలు మరియు పశ్చిమ కనుమల ప్రాంతాలలో తీర ప్రాంతాలతో పోలిస్తే ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి.

4. వాతావరణంలో ఉపరితల గాలి ప్రసరణ

భారతదేశ శీతోష్ణస్థితి ఉపరితల వాయుప్రవాహాల వల్ల కూడా ప్రభావితం అవుతుంది. ఉదాహరఫరే 25 డిగ్రీల ఉత్తర అక్షాంశం వద్ద ఏర్పడే తూర్పు జెట్ ప్రవాహం (గంటకు వేసవిలో 110కి.మీ. శీతాకాలంలో 184 కి.మీ. వేగం) వల్ల ఉష్ణోగ్రతలు తగ్గి మేఘాలు వర్షిస్తాయి.

ప్ర 2 ఎ) పేరా చదివి, అభిప్రాయం రాయడం

వృత్తి పనివాళ్లను పట్టణాలలో నివసించేలా ప్రోత్సహించడం వల్ల పట్టణాలు పెరగడమే కాకుండా వ్యవసాయేతర వృత్తులతో పాటు వ్యాపారం పెరిగింది. పట్టణాలతోపాటు సమస్యలు కూడా పెరిగాయి.

వ్యవసాయేతర వృత్తులు, వలసలు పెరిగి పట్టణ జనాభా పెరిగింది నివాస ప్రాంతాలలో జన సమ్మర్థం పెరిగి మురికివాడలు పెరిగాయి. రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వాలకు భారంగా మారింది. ఉదా: హైదరాబాద్.

పట్టణాల సహజ వృద్ధి అభిలషణీయమే కాని పాలకులు ప్రత్యేకంగా ప్రోత్సహించడం సమస్యలను పెంచుకోవడానికి దారితీస్తుంది.

(లేదా)

ప్ర. 2 బి) పేరా చదివి వ్యాఖ్యానించడం

భారత ఆర్థిక వ్యవస్థలో అవ్యవస్థీకృతరంగం ప్రధాన పాత్ర వహిస్తోంది. కాని ఈ రంగంలోని కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు.

వ్యవస్తీకృత రంగంలో తగినన్ని ఉపాధి అవకాశాలు లభించకపోవడమే ఇందుకు కారణం. ఉదాహరణకు మన దేశంలో 8% కార్మికులే వ్యవస్థీకృతరంగంలో పని చేస్తున్నారు.

పరిశ్రమల యజమానులు లాభాపేక్ష కలిగి ఉండడం మరొక కారణం. ఉదాహరణకు ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులు శ్రమ దోపిడీకి గురవడం మనందరికీ తెలుసు.

శ్రామికులకు తగిన దచువు, నైపుణ్యాలు లేకపోవడం కూడా కొంతవరకు కారణంగా చెప్పవచ్చు. అవ్యవస్థీకృత రంగంలోని కార్మికుల సమస్యలు తీర్చుటకు ప్రభుత్వాలు ఈ రంగంలోని వారికి కూడా ఉద్యోగభద్రత, సరియైన వేతనాలు వంటి సంస్కరణలు ప్రవేశపెట్టినట్లయితే ఉపాధి అవకాశాలు మెరుగుపడి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది.

సూచన :- పై రెండు పేరాలపై ఇచ్చిన అభిప్రాయాలు ఒక నమూనా మాత్రమే. అవి మాత్రమే అంతిమంకాదు. ఇందుకు భిన్నమైన అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొవాలి.

ప్ర.3 ఎ) 1. జ: 7052 మిలియన్లు

2. జ: 4007 మిలియన్లు

3. జ: యూరప్

4. జ: ఆసియా ఖండం. జననాల రేటు పెరిగి మరణాల రేటు తగ్గడం వల్ల భవిష్యత్‌లో ఆసియా జనాభా పెరగవచ్చు.

(లేదా)

ప్ర.3 బి) 1. జ: 2 సార్లు (1951లో మరియు 1961లో)

2. జ: భారతదేశ జనాభాలోని స్త్రీ, పురుష నిష్పత్తి.

3. జ: ఎ) లింగ వివక్షత

బి) విశు మరణాలు

సి) భ్రూణహత్యలు

డి) మత పరమైన కారణాలు

ప్ర. 4 మ్యాప్ పాయింటిగ్

ప్ర. 5. జ: 1) భారతదేశ తూర్పుతీర మైదానం బంగాళాఖాతం మరియు తూర్పు కనుమలకు మధ్య వ్యాపించి ఉంది.

2) ఇది పశ్చిమతీరంతో పోలిస్తే వెడల్పు ఎక్కువగాను, సారవంతంగాను ఉంటుంది.

3) ఇది పశ్చిమ బెంగాల్ తీరం నుండి తమిళనాడు తీరం వరకు విస్తరించి ఉంది.

4) మహానది, గోదావరి, కృష్ణా, కావేరి డెల్టాలతో వ్యవసాయం అభివృద్ధి చెందింది.

5) ఈ మైదానానికి స్థానికంగా ఒడిషాలో ఉత్కళతీరం, ఆంధ్రప్రదేశ్‌లో సర్కార్‌తీరం, తమిళనాడులో కోరమాండల్‌తీరం అని పిలుస్తారు.

6) చిల్కా, పులికాట్, కొల్లేరు సరస్సులు ఉన్నాయి.

సూచనలు:- పైవాటిలో ఏవైనా 4 పాయింట్లు రాస్తే 2 మార్కులు.

ప్ర. 6. జ: అడవుల నిర్మూలన వలన ఏర్పడే సమస్యలు.

1) పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది.

2) ఉష్ణోగ్రతలు పెరిగి భూగోళం వేడెక్కుతుంది.

3) ఋతుపవనాలు క్రమం తప్పుతాయి.

4) వన్య ప్రాణుల ఆవాఈసాలు దెబ్బతినడంతో అరుదైన జీవరాశులు అదృశ్యమవుతాయి.

5) నేలకోతకు గురవుతుంది.

6) అడవులను నమ్ముకున్న గిరిజన జాతులు తమ సంస్కృతిని కొల్పోతాయి.

7) అటవీ ఆధారపరిశ్రమలకు ముడిసరుకుల కొరత ఏర్పడుతుంది. తద్వారా ఉపాధి అవకాశాలు తగ్గుతాయి.

8) అడవులు, జాతీయ సంపద, అడవుల నిర్ములన వల్ల జాతీయాదాయపై పడుతుంది.

ప్ర. 7. జ: అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొనే సమస్యలుఫ

1. పని దొరకక పోవడం, అ్ప ఉపాధజ

2. ఉద్యోగభద్రత లేకపోవడం.

3. తక్కువ వేతనం, సామాజిక వివక్షత కలిగి ఉండటం

4. సెలవులు, ఋణ సదుపాయాలు, వైద్య సౌకర్యాలు, పని నిబంధనలు వంటివి లేకపోవడం

5. పనిభారం ఎక్కువగా ఉండడం.

ప్ర. 8. జ: నగరీకరణ వలస నగరవాసులు ఎదుర్కొనే సమస్యలు:

1) గృహవసతి కొరత

2) మురికి వాడల పెరుగుదల

3) డ్రైనేజీ, త్రాగునీరు, విద్యుత్, ట్రాఫిక్ మొ॥ సమస్యలు.

4) పర్యావరణ, ఆరోగ్య సమస్యలు

5) ఉపాధి కొరత

6) నేరాల సంఖ్య పెరిగి, శాంతిభద్రతల సమస్య తలెత్తడం

ప్ర. 9. జ: వలస ప్రజల జీవన వైవిధ్య విశిష్టత.

1) భిన్న వాతావరణంలో జీవించటం

2) విభిన్న సంస్కృతుల అవగాహన, సమ్మేళనం.

3) కొత్త ఆలోచనల ప్రభావం వల్ల పాత ఆలోచనలను ప్రశ్నిస్తారు.

4) ఆహార, వస్త్ర, నివాస, భాష విషయాల్లో వైవిధ్యం.

5) వివిధ సాంకేతిక పరికరాలను వాడడంలో నైపుణ్యం పెరుగుతుంది.

ప్ర.10.జ: 1) వ్యవసాయం, సేవారంగాలు.

2) పరిశ్రమలు, సేవారంగాలలో ఉపాధిజ అవకాశాలు పెరగడం.

11.జ: 7సం॥పై బడిన వారిలో అర్థవంతంగా చదవడం, రాయడం వచ్చిన వారి సంఖ్య.

12. జ: 1) సాంకేతిక నైపుణ్యం కలిగిన వారు అమెరికా, కెనడా, ఆస్ట్రేలిచా, జపాన్‌లకు వెళ్లడం.

2) తక్కువ సాంకేతిక నైపుణ్యం గలవారు దుబాయ్, యూ.ఎస్.ఎ., సౌదీ అరేబియా వెళ్లడం.

13. జ: 1) సాగునీటికి బోరుబావులు తవ్వకుండా ఉండటం.

2) ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలను ప్రోత్సహించకూడదు.

3) భూగర్భజల వాడకాన్ని నియంత్రించుటకు సమర్థవంతమైన చట్టాలను రూపొందించి, అమలు చేయటం.

4) భూయాజమాన్య హక్కు నుండి భూగర్భజల వినియోగ హక్కును వేరుచేసి, భూగర్భజలాలలను ఉమ్మడి ఆస్తిగా గుర్తించడం.

14. జ: అమ్మాయి చదువు – అవనికి వెలుగు

బాలికల విద్య – బంగారు భవితకు బాట

చదువుతున్న బాలిక – వెలుగుతున్న కాగడా

బాలికల విద్య – జాతికి విద్య

వివక్ష ఆపండి – బాలికల విద్యను ప్రోత్సహించండి.

15. జ: 1 కోటి జనాభాకు మించిన నగరాలు మహానగరాలు.

ఉదా:– ముంబాయి, ఢిల్లీ, కొల్‌కత్తా.

16. జ: తమిళనాడు

17. జ: ఒడిషా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక.

18. జ: బి) కర్కటరేఖ

19. సి) ఉన్నత హిమాలయాలు

20. డి) కేరళ

21. సి) 8

23. బి) భారత ఉత్తర మైదానాలు

24. డి) మధ్యప్రదేశ్

25. సి) 74.04%

26. డి) పడమర నుండి తూర్పు

27. ఎ) సేవారంగం

# సంగ్రహణాత్మక మూల్యాంకనము -2
# పేపర్ - 2
# సమాధాన పత్రము

తరగతి : 10వ మార్కులు: 40

1 ఎ) 1967 ఎన్నికల తరువాత భారత రాజకీయ వ్యవస్థలో వచ్చిన ప్రధాన మార్పులను వివరించండి.

జ: 1967 ఎన్నికల తరువాత వచ్చిన ప్రధాన మార్పులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. భారత రాజకీయ వ్యవస్థలో రాజకీయ పోటి తీరులో మార్పు వచ్చింది.
2. కాంగ్రెస్ పార్టీ యొక్క ఏకఛత్రాధి పత్యానికి తెరపడింది.
3. భారత రాజకీయాలలో బహుళ పార్టీ వ్యవస్థకు పునాది పడింది. Ex. DMK, CPI
4. ప్రాంతీయ అసమానతలు ప్రాంతీయ పార్టీల ఆవిర్భావానికి దారి తీసాయి.
5. కాంగ్రెస్ పార్టి అంతరంగికంగా బలహీనపడడంతో పార్టీ ఫిరాయింపులో ప్రారంభమైనాయి.
6. భారత రాజకీయాలలో ఆదిపత్య కులాల ప్రభావం పెరిగింది. Ex. A.P.లో రెడ్డి, కమ్మ, తమిళనాడులో వెల్లలు.
7. ఏర్పడిన ప్రభుత్వాలలో అవినీతి, అధికార కాంక్షలు, ఫిరాయింపులు పెరిగాయి.
8. ఈ సమయంలోనే దేశంలో మత విద్వేశాలు, ఉద్రేకాలు పెరిగినాయి.
9. భారత రాజకీయాలలో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు ప్రారంభమైనది.
10. రాజకీయాలలో ఏకపార్టీ పాలన అంతరించడం ప్రజాస్వామ్యవ్యవస్థ బలపడడానకి దారితీసింది.

బి) భారత రాజ్యాంగ మౌళిక సూత్రాల గురించి రాయండి.

జ: భారత రాజ్యాంగ మౌళిక సూత్రాలు:

1. భారత రాజ్యాంగం ప్రకారం భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామ్య వ్యవస్థను కలిగి ఉంటుంది.
2. రాజ్యాంగం భారత పౌరులకు భావ ప్రకటన, మతపరమైన స్వేచ్చను అంతస్థుల్లో, అవకాశాలలో సమానత్వాన్ని, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని కల్పిస్తుంది.
3. భారతదేశంలో పార్లమెంటరీ తరహా వ్యవస్థను ప్రవేశపెట్టింది.
4. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజనతో కూడిన సమాఖ్య వ్యవస్థను ఏర్పర్చింది.
5. స్వతంత్ర ప్రతిపత్తి గల ఏకీకృత న్యాయ వ్యవస్థను ఏర్పాటుచేసింది.
6. పౌరులందరికి ప్రాథమిక హక్కులు కల్పించింది.
7. సంక్షేమ రాజ్య స్థాపనకు ఆదేశిక సూత్రాలను పొందుపరిచింది.
8. ప్రతి పౌరుడు నిర్వర్తించాల్సిన ప్రాథమిక విధులను పేర్కొంది.
9. దేశ, అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించే అవకాశం కల్పించింది.
10. రాజ్యాంగం పౌరులందరికి ఒకే పౌరసత్వ, సార్వజనీన, వయోజన ఓటు హక్కును కల్పించింది.

2 ఎ) ఈ పేరాగ్రాఫ్ భారత స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన వివిధ ఆందోళనల స్వభావాన్ని తెలియజేస్తుంది. ఈ ఆందోళనలన్ని జాతీయ చైతన్నాన్ని కలిగి ఉన్నాయి. రెండవ ప్రపంచ యుద్ధంలో భారత

జాతీయ సైన్యం బ్రిటీష్ వారి చేతిలో ఓడింపబడి, బందీలుగా చేయబడ్డారు. వారిని విచారించి విద్రోహ చర్య కింద ఉరిశిక్ష విధించాలని నిర్ణయించారు.

ఈ విచారణ కొనసాగుతున్న సమయంలో దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ప్రజా తిరుగుబాట్లు జరుగుతున్నాయి ఈ తిరుగుబాట్లలో, పాల్గొన్న ప్రజలందరు మతాలకతీతంగా హిందూ, ముస్లింలందరు వారి పట్ల సానుభూతిని ప్రకటించారు. ఇది హిందూ, ముస్లీంల ఐక్యతకు దారి తీసి, బ్రిటీష్‌వారు అనుసరిస్తున్న విభజించి పాలించు విధానాలను దెబ్బతీసింది.

ఇది ఈ ప్రజా తిరుగుబాట్లు, ఆందోళనలు భారతీయులలో జాతీయ చైతన్యాన్ని పెంపొందించి, జాతీయ భావాన్ని బలోపేతం చేశాయి.

2 బి) ఈ పేరాగ్రాఫ్ ఫ్రెంచి వలస పాలకులు తమ వలస పాలితులైన వియత్నామీలకు పూర్తి స్థాయిలో ఫ్రెంచి విద్యను అందించాక పోవడానికి గల కారణాలను తెలియజేస్తుంది. వాస్తవానికి బ్రిటీష్‌వారి లాగానే ఫ్రెంచివారు కూడా అనాగరికులైన వియత్నామీలకు తమ పాలన నాగరికత నేర్పడం తమ కర్తవ్యమని భావించారు. దానికి విద్య ఒక మార్గమని భావించారు.

కాని వారు పూర్తిస్థాయిలో ఫ్రెంచి విద్యను వియత్నామీలకు అందించే విధానాలను వ్యతిరేకించారు. ఎందుకనగా వియత్నామీలు విద్యావంతులైతే వారు చైతన్యవంతులై తమ వలస పాలనను ప్రశ్నిస్తారు, వ్యతిరేకిస్తారు.

విద్యావంతులైన వియత్నామీలు, ఫ్రెంచివారు చేస్తున్న ఉద్యోగాలను లాగేసుకుంటారు అని భావించారు.

విద్యవలన వియత్నామీలలో జాతీయ భావాలు పెరిగి తమ పరిపాలనను వ్యతిరేకించవచ్చని భయపడసాగారు.

కాబట్ట ఫ్రెంచివారు తమ పరిపాలలను సమర్థించే, బలోపేతం చేసే విద్యా విధానాలను ప్రవేశపెట్టారని నేను భావిస్తున్నాను.

3 ఎ) చమురు వెలికి తీయడం యధేచ్ఛగా జరగడం వలన భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తుతాయి?

జ: యధెచ్ఛగా చమురు వెలికి తీయడం వలన ఈ క్రింది సమస్యలు తలెత్తుతాయని చెప్పవచ్చు.

1. సముద్రపు నీటిలో చమురు కలవడం వలన సముద్ర జీవావరణ వ్యవస్థ తీవ్రంగా ప్రభావితమౌతుంది. ఉదా: సముద్ర చేపన ఉత్పత్తి తగ్గిపోతుంది.

2. చమురు ప్రభావంతో మడ అడవులు అంతరించి పోతున్నాయి. ఈ అడవులు అంతరించడం వలన జీవావరణ వ్యవస్థ దెబ్బతింటుంది.

3. ఈ చమురు వలన భూగర్భ జలాలు కలుషితమౌతున్నాయి. ఫలితంగా పంటల ఉత్పత్తి దెబ్బతింటుంది.

4. త్రాగునీరు కలుషితమై మానవులకు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఏర్పడవచ్చు.

5. సముద్ర తీరప్రాంత పర్యావరణం ప్రభావితమై అక్కడ నివసించే జీవుల మనుగడ దెబ్బతింటుంది.

6. వాతావరణ కాలుష్యం పెరిగి వివిధ సమజ్యలు ఉత్పన్నమౌతాయి.

7. భవిష్యత్తులో చమురు నిల్వలు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడుతుంది.

8. వివిధ ప్రాంతాలలో పర్యావరణపరమైన ఆందోళనలు, శాంతిభద్రతల సమస్యలు తలెత్తవచ్చు.

3 బి) ఇటీవల కాలంలో ప్రాంతీయ పార్టీల ఆవిర్భావానికి గల కారణాలను అంచనా వేయండి.

జ: 1. ప్రాంతీయ అసమానతలు ప్రాంతీయ పార్టీల ఆవిర్భావానికి దారి తీసాయి.

2. కుల, మత ఆధిపత్యపు ఘర్షణలు తలెత్తి, ప్రాంతీయ పార్టీలు ఏర్పాటుచేయుటకు కారణమౌతున్నాయి.
3. అధికారదాహం, సంకుచిత భావనలు వంటి అంశాలు ప్రాంతీయ పార్టీల ఏర్పాటుకు దారితీస్తాయి.
4. భాషా, సాంస్కృతిక పరమైన అసమానతలు ప్రాంతీయ పార్టీల పుట్టుకను ప్రోత్సహిస్తున్నాయి.
5. వివిధ ప్రాంతాల కనసలు తమ ఆత్మగౌరవానికి అవమానం జరిగిందని భావించడంతో ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయి. ఉదా: A.P.లో తెలుగదేశం పార్టీ.
6. వివిధ ప్రాంతాల ప్రజలు పరిపానలో తమకు స్వయం ప్రతిపత్తి కావాలని కోరుకోవడం కూడా ప్రాంతీయ పార్టీల స్థాపనకు దోహదం చేస్తున్నాయి. ఉదా: పంజాబ్‌లో అకాళీదల్ అస్సాంలో AGP
7. ప్రాంతీయ ఉద్యమాలు ప్రాంతీయ పార్టీల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నాయి. ఉదా: తెలంగాణలో TRS పార్టీ.
8. రాజకీయ అవినీతి, బంధుప్రీతి మొదలగునవి కూడా ప్రాంతీయ పార్టీల పుట్టుకకు రోహదపడుతన్నాయి. ఉదా: ఢిల్లీలో ఆమ్‌ఆద్మీపార్టీ.

5) జర్మనీ ఆర్థిక వ్యవస్థపై "తీవ్ర ఆర్థిక మాంద్యం" ఎలాంటి ప్రభావం చూపింది?

జ: ఆర్థిక మాంద్యం 1929 ప్రభావంతో జర్మని పారిశ్రామిక ఉత్పత్తి 1929తో పోల్చితే 40%నికి పడిపోయింది. కార్మికులు ఉపాధి కోల్పోయారు. దానితో నిరుద్యోగ సమస్య తీవ్రతరమైనది. ప్రజలలో నిరాశ, నిస్పృహలు అలుముకున్నాయి. జర్మనీ కరెన్సీ విలువ పడిపోయి వర్తన వ్యాపార రంగాలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోవడం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. రాజకీయ అస్థిరత్వం పెరిగి ప్రభుత్వాలు స్థిరమైన పాలన అందించలేకపోయాయి.

ప్ర. 6. భారతదేశ విభజనకు దారితీసిన ఏవైనా రెండు కారణాలు రాయండి.

జ: 1. భారతీయ ముస్లింలలో పెరిగిన అభద్రతా భావం వలన వారు ప్రత్యేక దేశం కోరుకోవడానికి దారితీసింది.
2. మతపరమైన ఉనికి కాపాడుకోవడానికి, మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టడం.
3. బ్రిటీష్‌వారు అనుసరించిన "విభజించు – పాలించు" విధానం తదితర కారణాలు ప్రజల మధ్య, హింసను పెంచి విభజనకు దారితీసింది.

ప్ర. 7. ప్రపంచ శాంతికి సంబంధించి రెండు నినాదాలు రాయండి.

జ: 1. ఆయుధాలు వద్దు – అభివృద్ధి ముద్దు.
2. ప్రపంచ శాంతివర్ధిల్లాలి – జాత్యాహంకారం నశించాలి.
3. కలిసి నడుద్దాం – ప్రపంచ శాంతి కాపాడుదాం.
4. యుద్ధం వద్దు – శాంతి ముద్దు.

8. ఎ) 1971–80, 1981 –90.
బి) 99 సవరణలు

9. సర్దార్ వల్లభాయ్ పటేల్‌లో నాకు నచ్చిన గుణాలు.
ఎ) ధైర్యం బి) త్యాగం సి) సమయస్ఫూర్తి డి) దేశభక్తి ఇ) నిస్వార్థం.

ఈయన భారతదేశ:లోని 562 స్వదేశీసంస్థానాలను దేశంలో విలీనం చేసి, దేశ ఐక్యతకు పాటు పడ్డాడు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని ఎన్నిసార్లు జైలుశిక్ష అనుభవించి తన జీవితాన్ని దేశసేవలో అంకితం చేశాడు.

10. చైనాలో భూసంస్కరణల్లో భాగంగా భూస్వామ్య వ్యవస్థను రద్దుచేసి, భూమిని భూమిలేని వారికి పంచడం

జరిగింది. రైతాంగ సంఘాలను ఏర్పాటుచేసి, స్థానిక నాయకత్వాన్ని సభ్యులుగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సంస్కరణల వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరిగి రైతుల ఆర్థిక పిరస్థితి మెరుగుపడింది.

11. భారత రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలోని అంశాలు – విద్య, వైద్యం, అడవులు, వివాహం, విడాకులు, క్రిమినల్ న్యాయం మఇ॥నవి.

12. ఈ గ్రాఫ్ 1880 నుండి 1914 వరకు ప్రపంచ దేశాల సైనిక వ్యయం గురించి తెలుపుతుంది.

13. 1880–1900 మధ్య కాలంలో పెట్టిన సైనిక ఖర్చు మొత్తం 73 మిలియన్ల పౌండ్లు.

14. 1880 – 1914 వరకు సైనిక ఖర్చు 200% పెరిగింది.

15. ఈ దేశాలు సామ్రాజ్యవాదంలో భాగంగా తమ ఆధిపత్యాన్ని పెంచుకోవడానికి, తమ వలస ప్రాంతాలను కాపాడుకోవడానికి, తమ దేశ రక్షణకు ఆయుధాలపై ఖర్చును పెంచాయి.

16. నైజీరియాలో నివసిస్తున్న తెగలు

1. హౌసా, పులాని

2. ఈబో

3. మెరుబా

17. నైజీరియాలోని ఉత్తర భాగంలో హౌసా – పులాని ప్రజలు నివసిస్తున్నారు.

| | | | | |
|---|---|---|---|---|
| 18. D | 19. A | 20. D | 21. A | 22. D |
| 23. D | 24. B | 25. D | 26. C | 27. C |

## Frequently Asked Questions
## (Social Studies)

1. రెండవ విద్యా ప్రమాణం (AS-II) సమాధానాన్ని Paragraph రూపంలో రాయాలా? Pointwise రాయాలా?

జ: AS-II క్రింద ఇచ్చిన Paragraph చదివి అర్థం చేసుకోవాలి. అర్థం చేసుకొన్న విషయాన్ని ఆధారంగా తన అభిప్రాయం Paragraph రూపం లోనైనా Pointwise రూపంలోనైనా ఉండవచ్చు (ప్రశ్నల/పేరా స్వభావం బట్టి).

2. సమకాలీన అంశాలు పాఠ్యపుస్తకం ఆధారంగా ఇస్తారా? జనరల్‌గా ఇస్తారా.

జ: సమకాలీన అంశాలపై ప్రశ్నలు పాఠ్యపుస్తకం ఆధారంగానే ఇవ్వబడతాయి.

3. ప్రశ్నలు చాలా పెద్దవిగా ఉంటున్నాయి. విద్యార్థులు అర్థం చేసుకోవడం కష్టంగా ఉంది. దీనిని ఎలా అధిగమించాలి.

జ: ప్రశ్నలను పెద్దగా ఇవ్వడానికి కారణం Concept ను అభివృద్ధి చేయడం కోసమే 15ని॥లు అధిక సమయం ఇవ్వడం విద్యార్థి ప్రశ్నలను అర్థం చేసుకోవడమే.

4. ప్రస్తుత విధానంలో విద్యార్థులు 10/10కి గ్రేడుపాయింట్ సాధంచడం ఎలా?

జ: అడిగిన ప్రశ్న ఏ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని అడిగారో దానిని దృష్టియందు ఉంచుకొని సమాధానం రాయాలి. ప్రశ్నలను మార్చి అడిగినపుడు దానికి తగ్గ సమాధానాన్ని మార్చిరాయడం అలవర్చుకోవడం వల్ల సరియైన పూర్తి మార్కులు పొందవచ్చు.

5. DCEB ప్రశ్నపత్రంలో MAPs, Graphs, Pie chants పూర్తి clarity లేకుండా విద్యార్తులు సమాధానం రాయలేకుండా ఉంటున్నాయి? దీనికి పరిష్కారం?

జ: విద్యార్థులకు అర్థం అయ్యేవిధంగా, సందిగ్ధం లేకుండా పటాలు ఇవ్వబడితాయి.

6. ప్రశంస క్రింద ఎటువంటి ప్రశ్నలు వస్తాయి?

జ: ప్రశంస క్రింద నినాదాలు రాయడం, కరపత్రం, పోస్టర్ తయారీ, లేఖ రాయడం, ప్రకృతి ప్రాధాన్యత లాంటి ప్రశ్నలు ఉంటాయి.

7. విషయ అవగాహనా కాకుండా మిగతా విద్యా ప్రమాణాలలో జవాబు ఏమి రాసినా మార్కులు ఇస్తారు.

జ: ప్రశ్నకు సంబంధం లేకుండా రాసిన జవాబుకు మార్కులు ఇవ్వరు.

8. పటనైపుణ్యాంలో ఇచ్చిన ప్రశ్నను గుర్తించేటప్పుడు తప్పనిసరిగా గుర్తించి, రాయాలి. (ఉదా: కృష్ణానదిని గుర్తుతో గుర్తించడంతో పాటు కృష్ణానది అని రాయాలి.

9. బహూళైచ్చిక ప్రశ్నలు (MCQ) కేవలం విషయావగాహన నుంచే వస్తాయా?

జ: సామర్థ్యాల భారత్వం ప్రకారం ప్రశ్నలు ఇస్తారు. కాబట్టి AS-I, AS-III మరియు AS-V నుండి MCQ వస్తాయి.